# విజేతలు సెయింట్ ఆన్స్ విద్యాసంస్థలు

## 'ఈనాడు' ఛాంపియన్‌షిప్ జూనియర్స్, సీనియర్స్‌లోనూ జయకేతనం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే

'ఈనాడు' ఆధ్వర్యంలో పది రోజులుగా ఎంతో ఉత్సాహంగా జరుగుతున్న ఈఎస్ఎల్ క్రీడా సంబరం శుక్రవారంతో ముగిసింది. క్రికెట్ సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ సెయింట్ ఆన్స్ విద్యా సంస్థల జట్లు జయకేతనం ఎగురవేశాయి. జిల్లా స్థాయి పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబర్చిన జట్లు రీజనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100, 200 మీటర్ల పరుగు, చెస్ పోటీల్లో క్రీడాకారులు తలపడ్డారు. కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానాల్లో పోటీలు జరిగాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ ఫైనల్స్ కళ్లం ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరిగాయి.

Sri Datta Hospitals

### ఏడు ఓవర్లలోనే లక్ష్య ఛేదన

జూనియర్స్ విభాగంలో సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాల(చీరాల)-ఏఎం రెడ్డి జూనియర్ కళాశాల(నరసరావుపేట) క్రికెట్ జట్ల మధ్య శుక్రవారం ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన సెయింట్ ఆన్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఏఎంఆర్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన సెయింట్స్ ఆన్స్ జట్టు ఓపెనర్లు ఒంటి చేత్తో జట్టుకు విజయాన్ని అందించారు. తరుణ్ 45 పరుగులు చేశారు. ఏడు ఓవర్లలోనే 84 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో సెయింట్ ఆన్స్ జట్టు ఘన విజయం సాధించింది. ఏఎం రెడ్డి కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.

100 మీటర్ల పురుషుల పరుగు పందెంలో విజేతలు శ్రీనివాస్ (ప్రథమ), మారుతీ (ద్వితీయ), సుమంత్ (తృతీయ)

చెస్ విజేత జబేర్ అహ్మద్‌కు బహుమతి అందజేస్తున్న ఆస్టర్ రమేష్ ఆసుపత్రి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, పక్కన 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశులు, కోయ సుబ్బారావు, ఎస్పీ సతీష్‌కుమార్, మోహన్‌రెడ్డి, బీఎస్‌బీ రెడ్డి

100 మీటర్ల మహిళల పరుగు పందెంలో విజేతలు పర్వీన్ (ప్రథమ), అనుష్య(ద్వితీయ), సౌమ్య(తృతీయ)

200 మీటర్ల పురుషుల పరుగు పందెం విజేతలు మారుతి (ప్రథమ), చైతన్య(ద్వితీయ), లక్ష్మీనారాయణ(తృతీయ)లతో అతిథులు

### నిప్పులు చెరిగిన బౌలర్లు

సీనియర్స్ విభాగంలో సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)-కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట) జట్ల మధ్య ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన కేబీఆర్ డిగ్రీ కళాశాల జట్టు 9 వికెట్లు కోల్పోయి 32 పరుగులే చేసింది. విజయ లక్ష్యం చాలా తక్కువ ఉండడంతో సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ జట్టు 4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 34 పరుగులు చేసి 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. కేబీఆర్ డిగ్రీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.

### నితీష్‌రెడ్డి వలే క్రీడాకారులు రాణించాలి

కష్టపడితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ఎస్పీ సతీష్‌కుమార్ సూచించారు. కళ్లం ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల క్రికెట్‌లో ప్రతిభ కనబర్చిన నితీష్‌రెడ్డి వలే క్రీడాకారులు రాణించి సామర్థ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. ఇదే ఉత్సాహాన్ని రాబోయే పోటీల్లోనూ చూపి మరిన్ని విజయాలు సాధించాలన్నారు. యువత గంజాయి, ఆల్కహాల్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఫిట్‌నెస్ అందరి జీవితంలో భాగం కావాలన్నారు. ఆస్టర్ రమేష్ ఆసుపత్రి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ చాలా సంవత్సరాలు క్రీడలు ఆడానని, క్రీడల్లో రాణించాలంటే కష్టపడాల్సిందేనన్నారు. రెండు గంటలు చదువుకొని, రెండు గంటలు ఆటలకు కేటాయించాలని, అప్పుడే రెండింటిలోనూ రాణిస్తారన్నారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు, కళ్లం ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ బీఎస్‌బీ రెడ్డి, 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశులు విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు.

### వివిధ క్రీడాంశాల్లో విజేతలు వీరే..

- కబడ్డీ ఫైనల్స్ మ్యాచ్‌లో స్కాలర్స్ జూనియర్ కళాశాల జట్టు విన్నర్‌గా, వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.
- వాలీబాల్ ఫైనల్స్ మ్యాచ్‌లో వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు విన్నర్‌గా, టీజేపీఎస్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.
- 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలుర విభాగంలో జె.శ్రీనివాస్(వాగ్దేవి కళాశాల) ప్రథమ, మారుతీ (వాగ్దేవి కళాశాల) ద్వితీయ, సుమంత్ (హిందూ కళాశాల) తృతీయ స్థానాలు సాధించారు
- 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలికల విభాగంలో పర్వీన్(టీజేపీఎస్ కళాశాల) ప్రథమ, అనుష్య (వాగ్దేవి కళాశాల) ద్వితీయ, సౌమ్య(వాగ్దేవి కళాశాల) తృతీయ స్థానాలు సాధించారు.
- 200 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలుర విభాగంలో మారుతీ (వాగ్దేవి కళాశాల) ప్రథమ, చైతన్య (హిందూ కళాశాల) ద్వితీయ, లక్ష్మీనారాయణ (వాగ్దేవి కళాశాల) తృతీయ స్థానాలు పొందారు.
- 200 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలికల విభాగంలో పర్వీన్ (టీజేపీఎస్) ప్రథమ, తిరుపతమ్మ(వాగ్దేవి) ద్వితీయ, సౌమ్య (వాగ్దేవి) తృతీయ స్థానాలు పొందారు.
- చెస్‌లో షేక్ జబేర్ అహమ్మద్ (ఏపీఆర్ ఉర్దూ జూనియర్ కళాశాల) విన్నర్‌గా, అభిషేక్(మోడ్రన్ జూనియర్ కళాశాల) రన్నర్‌గా నిలిచారు.
- బ్యాడ్మింటన్ పోటీల్లో విన్నర్‌గా డి.శ్రీనివాసరావు(నవోదయ), రన్నర్‌గా జీవన్(ప్రభుత్వ జూనియర్ కళాశాల, వినుకొండ) నిలిచారు.

200 మీటర్ల మహిళల పరుగు పందెంలో విజేతలు పర్వీన్(ప్రథమ), తిరుపతమ్మ(ద్వితీయ), సౌమ్య(తృతీయ)లతో అతిథులు

బ్యాడ్మింటన్‌లో విజేత శ్రీనివాసరావు, రన్నర్ జీవన్‌లకు ట్రోఫీలు అందజేస్తూ..

వాలీబాల్ విజేత వాగ్దేవి కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

కబడ్డీ విజేత స్కాలర్ కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, పక్కన మమత, అతిథులు

## పట్టభద్రులారా ఆలోచించి.. మద్దతు ఇవ్వండి

మాట్లాడుతున్న తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాల్లోని పట్టభద్రులందరూ చంద్రబాబు పాలనను దృష్టిలో ఉంచుకుని మద్దతు ఇవ్వాలని కృష్ణా, గుంటూరు జిల్లాల తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేసి, ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బందుల పాలు చేసి మాట్లాడే స్వేచ్ఛను హరించారన్నారు. ఆదే విభజన తర్వాత ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నా ఉద్యోగులకు ఫిట్‌మెంట్ 43 శాతం ఇచ్చి గౌరవించినట్లు చెప్పారు. తర్వాత వైకాపా పాలనలో ఏం జరిగిందో గుర్తుంచుకోవాలన్నారు. జీతాల పెంపు పక్కన పెడితే 1న జీతాలు తీసుకోలేని దుస్థితి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1న జీతాలు, పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఇవే అంశాలను కార్యకర్తలు, నేతలు పట్టభద్రుల ఓటర్లకు తెలిపి ఓట్లు కోరాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే అరవింద బాబు, మాజీ ఎమ్మెల్సీలు ఏఎస్ రామకృష్ణ, అశోక్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఉన్నారు.

## వైకాపా పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

నరసరావుపేట అర్బన్ : వైకాపా పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని.. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. జగన్ నియంతృత్వ ఆలోచనల కారణంగా 12611 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని చెప్పారు.


సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీసు, గుంటూరు

నోటిఫికేషన్

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్ గుంటూరు వారు గుంటూరు, బాపట్ల, పల్నాడు, వై.ఎస్.ఆర్. కడప, నంద్యాల, తిరుపతి జిల్లాలలో (02 పోస్టులు) కాంట్రాక్టు ప్రాతిపదికన బిజినెస్ కరస్పాండెంట్‌ల పర్యవేక్షించడానికి బిజినెస్ కరస్పాండెంట్ సూపర్‌వైజర్‌ను నియమించుటకు కోరదరఖాస్తులను ఆహ్వానించడమైనది. దరఖాస్తులను సమర్పించుటకు చివరి తేదీ: 24.01.2025. దరఖాస్తు ఫారం, ఎంపిక ప్రక్రియ మరియు నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ www.centralbankofindia.co.in లో 'రిక్రూట్‌మెంట్'ను సందర్శించండి. సం/- రీజనల్ హెడ్


## ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

నాగరాజు (పాతచిత్రం)

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : వివాహేతర సంబంధం ఒకరి హత్యకు కారణమైంది. పోలీసుల వివరాల మేరకు... చిలకలూరిపేటకు చెందిన పాలపర్తి నాగరాజు (40) మినీ లారీ డ్రైవర్. ఇతనికి భార్య నాగమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరు కొన్నాళ్లుగా శాంతినగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాలుగేళ్ల నుంచి నాగరాజు మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీనిపై పెద్దలు పలుమార్లు హెచ్చరించినా లెక్క చేయలేదు. సుభానినగర్ పాత అయ్యప్పస్వామి గుడి సమీపంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆమెతో సన్నిహితంగా మెలుగుతున్నాడు. అయితే దైక్‌మెన్ కాలనీలో నివాసముంటున్న ఆమె భర్త అఖిల చెంచయ్య, వరుసకు కుమారుడైన ప్రభుదాసు దీన్ని జీర్ణించుకోలేకపోయారు. గురువారం రాత్రి సుభానినగర్ వద్ద ఉన్న నాగరాజుపై చెంచయ్య, ప్రభుదాసు కత్తితో దాడి చేశారు. గొంతుకోసి దారుణంగా హత్య చేశారు. సీఐ రమేష్‌బాబు, ఎస్సై చెన్నకేశవులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం మృతదేహాన్ని శుక్రవారం బంధువులకు అప్పగించారు.

### బస్సు ఢీకొని మహిళ మృతి

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన గురజాల బస్టాండులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. 35- 40 ఏళ్ల మధ్య వయసు ఉన్న మహిళ పట్టణంలో భిక్షాటన చేస్తూ బస్టాండ్‌లో ఉంటోంది. గుంటూరు నుంచి మాచర్లకు వెళుతున్న బస్సు బస్టాండ్‌లోకి వస్తున్న క్రమంలో మహిళను ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### కత్తితో దాడి.. ముగ్గురు అరెస్టు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే : మద్యం మత్తులో యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన నరసరావుపేట పట్టణంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు... పట్టణంలోని వినుకొండ రోడ్‌లోని ఓ బేకరిలో పనిచేసే చెన్నకేశవులు, దుర్గారావు, కార్తిక్ మద్యం మత్తులో సిగరెట్ తాగేందుకు అర్ధరాత్రి బస్టాండ్ ఎదుట ఓ దుకాణం వద్దకు వచ్చారు. అక్కడున్న షేక్ ముస్తాఫాను అగ్గిపెట్టె అడుగగా అతను లేదని చెప్పాడు. దీంతో ముగ్గురూ అతనితో వాగ్వాదానికి దిగారు. ఆపై మత్తులో కత్తితో దాడి చేశారు. ఘటనపై రెండో పట్టణ ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి ముగ్గురు నిందితుల్ని అరెస్టు కోర్టులో హాజరు పరిచారు.

## చర్చి గోడ నిర్మాణానికి రూ.10లక్షల సాయం

చర్చి ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దాత నడికట్టు రామిరెడ్డి

చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని గోల్కొండ గ్రూప్ సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి కోరారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల ఎస్.సి.కాలనీలో సెవెన్ డే ఎడ్వెంటిస్ చర్చి ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని, చర్చి ప్రహరీ నిర్మాణానికి తాను రూ.10 లక్షలు విరాళం అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో యన్నం శివారెడ్డి, గాదె రమణారెడ్డి, శ్రీనివాస్ కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం రామిరెడ్డిని సత్కరించారు.

### బ్రాయిలర్ ధరలు

(కిలో రూ.లలో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 130, చికెన్ విత్‌స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

కృష్ణా జిల్లాలో: నెక్‌ జోన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -108 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

ఉమ్మడి పశ్చిమ గోదావరి & తూర్పు గోదావరి జిల్లాలు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 111, 119, 110 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 230.

### నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ పరిధిలో ఫారం గేట్ వద్ద ధర 100 గుడ్లకు రూ. 588 (రవాణా & ఇతరాలు అదనం) ★ నెక్ విజయవాడ జోన్ పరిధిలో ధర రూ.6కి.


91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| సుప్రభాతం దేవా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| కాలేజ్ స్టైల్ | సా. 5 - రా. 9 |
| ఈ స్టార్ మీ స్టార్ | రా. 9 - రా. 10 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 10 - తె. 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008538017

THE Raymond SHOP
• 9th Lane, Arundelpet Main Road ✆ 0863-2232647
• Y5 Mall, Opp. Spencers Brundavan Gardens ✆ 0863-4008093



यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయకార్యాలయం - నరసరావుపేట
డి.నెం. 522-ఎ, 1వ ఫ్లోర్, రెడ్డి నగర్, నరసరావుపేట, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522601

APPLICATIONS ARE INVITED

యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో 11 నెలల కాంట్రాక్టు పద్ధతిన దిగువన తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.

ఫ్యాకల్టీ-(1) : 1) ఏదైనా గుర్తింపు పొందిన ప్రభుత్వ విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ / పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి ఉండాలి, MA సోషల్ వర్క్స్, MA రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, సైకాలజీ, BSC అగ్రికల్చర్, హార్టికల్చర్, BA + Bed వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) ప్రవేశస్థాయిలో కావలసిన వయస్సు- 22 నుండి 40 సం॥లు. 3) బోధనలో నైపుణ్యం కలిగి ఉండాలి. 4) మంచి సంభాషణ చాతుర్యం ఉండి, ఇంగ్లీష్ మరియు హిందీలో పరిజ్ఞానం అదనపు ప్రయోజనం, 5) స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లలో పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది, 6) M.S.ఆఫీస్‌లో నైపుణ్యం, తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ వర్క్ ఉండాలి మరియు ఇంటర్నెట్ వినియోగం తప్పనిసరి.
ఎంపిక విధానం: వ్రాతపరీక్ష, ఇంటర్వ్యూ మరియు బోధన సామర్థ్యపరీక్ష వేతనం నెలకు : 30,000/- (కన్సాలిడేటెడ్)

ఆఫీస్ అసిస్టెంట్ -(1) : 1) ఏదైనా గుర్తింపు పొందిన ప్రభుత్వ విశ్వవిద్యాలయం నుండి BSW/ BA/ B.Com గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలి, కంప్యూటర్ అకౌంటింగ్‌లో పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును, 2) ప్రవేశస్థాయిలో కావలసిన వయస్సు - 22 నుండి 40 సం॥లు. 3) మంచి సంభాషణ చాతుర్యం ఉండి, ఇంగ్లీష్ మరియు హిందీలో పరిజ్ఞానం అదనపు ప్రయోజనం, 4) M.S.ఆఫీస్‌లో నైపుణ్యం, తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ వర్క్ ఉండాలి మరియు ఇంటర్నెట్ వినియోగం తప్పనిసరి.
ఎంపిక విధానం: వ్రాతపరీక్ష మరియు ఇంటర్వ్యూ వేతనం నెలకు : 20,000/- (కన్సాలిడేటెడ్)

అటెండర్-(1) : 1) కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండాలి, 2) ప్రవేశస్థాయిలో కావలసిన వయస్సు - 22 నుండి 40 సం॥లు.3) ప్రాంతీయ భాష తెలిసి ఉండాలి.
ఎంపిక విధానం: ఇంటర్వ్యూ వేతనం నెలకు : 14,000/- (కన్సాలిడేటెడ్)

అర్హతగల అభ్యర్థులు పై సంస్థ నందు ఉంచబడిన దరఖాస్తు నిర్దేశిత నమూనా లో పూర్తిచేసి 23-01-2025 తేదీలోగా అందజేయవలెను. పూర్తి చేసిన దరఖాస్తులతో దిగువ తెలిపిన సర్టిఫికేట్ కాపీలు జతపరచవలెను.

1) 10వ తరగతి / యస్.యస్.సి / తత్సమాన సర్టిఫికేట్, 2) ఇంటర్మీడియట్ లేదా తత్సమాన సర్టిఫికేట్, 3) డిగ్రీ సర్టిఫికేట్, 4) యోగ్యత పత్రం కాపీలు, 5) 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, 6) నివాస ధరువాహ ధ్రువీకరణ పత్రము.

పూర్తి చేసిన దరఖాస్తులను పైన తెలుపబడిన సర్టిఫికేట్ కాపీలతో కలిపి అందజేయవలసిన చిరునామా : యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, ప్రధాన రహదారి, రావిపాడు, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రావిపాడు బ్రాంచ్, మెయిన్ రోడ్, రావిపాడు, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా.
ఫోన్ నెం.9160715058 మెయిల్ ఐడి:rsetipalnadu@gmail.com

తేది : 03-01-2025 ప్రదేశం : నరసరావుపేట
రీజనల్ హెడ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి అధిక మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

BUSINESS OFFER

Good బిజినెస్ ఆఫర్స్, డేటామార్క్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫ్రాంఛైజీలు, ఇన్వెస్టర్స్ వెంటనే బుక్ చేసుకోండి. ✆ 93911 30178, 93980 97131.

FOR SALE

గుంటూరులో మంచి కండిషన్‌లో ఉన్న టిఫిన్ హోటల్ ఫుల్ ఎక్విప్‌మెంట్ అమ్మబడును. ✆ 90309 96789.

REAL ESTATE

GENERAL

రాజా రాముక్కప్ప వెనుకా వద్ద CRDA స్థలం గజం 21000/- ఉమ్మడికాలనీ దగ్గర గజం 14000/-, తాడేపల్లి గజం 42000/-, మంగళగిరి 30 ఎకరం 15 వేలు ధర. 98035 30555.

FLAT FOR SALE

BRODIPET

2 BHK Apartment for Sale-1st Floor -No Car Parking- Centrally located-2/18 Brodipet-FF-1, 1st Floor, Narayanadri Apartments, Guntur-Vegetarians Please- Brokers excuse please - Price negotiable after visit by Buyer only. Contact Seetharamaiah: 90633 13022.

INNER RING ROAD

వర్షిత నివాస్ ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర గేటు దగ్గర అత్యంత నాణ్యతతో ఆర్చిడ్ & వాటర్ కాంపౌండ్ 2BHK ఫ్లాట్ రెడీ ఒక్కొక్క 42 లక్షలే. ✆ 9848110543, 8885566086.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

రాజధాని అమరావతి రోడ్డులో అభివృద్ధి చెందుతున్న ఫ్లాట్లు అమ్మకం 40 ఎకరాల APCRDA అప్రూవ్డ్ మరియు RERA నమోదైన వెంచర్ సిద్ధం క్రెడిట్ ఎటువంటి ఫ్లాట్స్ ఉన్నాయి. రాయిడింగ్ ఇవ్వబడును. 91772 65559.

PROPERTY FOR SALE

GENERAL

Sale Commercial Building 252 చ.గజాలలో మారీస్‌పేట, తెనాలి వైభవ్ హోటల్ దగ్గర. Ph: 9908650069

TO LET

2BHK Semi Furnished East Facing Flat for Rent. At Lotus Landmark, Block 4, 1st Floor Kedareshwarapeta, VJA. Preference to Govt./Bank Employees with Family. Ph: 79930 46555.

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 6/3 వ లైన్ పక్క ట్రాన్స్‌పోర్ట్ ప్రక్కన, గ్రౌండ్ ఫ్లోర్ 1500 చ.అ. మొత్తం లేదా 2 పోర్షన్లుగా అద్దెకు కలదు. 73866 51999, 91549 62777.

JOBS

Off Asst. Male MS Office, Office Work, DTP, Tally Invoice Etc. 3-5 Yrs exp., Salary 15-18K Time: 10 am to 9 pm, Arundelpet, Guntur. 99480 84005.

Wanted B-Pharmacy or D-Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Certificate Registration Mandatory. 63009 75241.

Urgently Hiring Female Telecallers with Good Communication Skills, Freshers/ Experienced, Inter & above. Naidupeta, Guntur - 80084 85511.

ఇంటి వద్ద నుండి పనిచేయండి. అదనపు ఆదాయం పొందండి. గృహిణులు, విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్ వ్యాపారస్తులు సంప్రదించండి. ✆ 99082 22085.

ఓమ్ హోటల్ నందు క్లీనింగ్ / హెల్పర్స్ / కిచెన్ సూపర్‌వైజర్ పనిచేయుటకు వర్కర్స్ / సర్వర్లు కావలెను. వసతి, భోజనం. జీతం: 20K. ✆ 89776 39662, 89776 39663.

కంప్యూటర్ అనుభవమున్న స్టాఫ్ - 2 కావలెను. Q: డిగ్రీ, M.S.Office, Tally. పెదకాకాని ఆఫీసుకు ఇంగ్లీష్, తెలుగు, తమిళ్ తెలిసిన వారికి ప్రాధాన్యత. ✆ 95533 83555.

స్టేషనరీ అసోసియేషన్‌లో పని మేనేజర్ తెలుగు మరియు ఇంగ్లీష్ భాష నందు అనుభవం ఉన్న డిగ్రీ అర్హత చదివిన అభ్యర్థులు కావలెను. మరియు బిల్ ఫండర్ హాల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 99664 20777.

బాపట్లలోని ప్రముఖ ఇన్‌స్టిట్యూట్ కంపెనీ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కమ్ బిలింగ్ (స్త్రీ/పు) మరియు అకౌంటెంట్ & ఆఫీస్ బాయ్ (స్త్రీ/పు) కావలెను. సంప్రదించండి 88866 08899, 88866 58899.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న 1) రిసెప్షనిస్ట్ 2) ICU Staff, 3) Duty Doctor, 4) ఫ్లోర్ మేనేజర్, 5) ల్యాబ్ టెక్నీషియన్ 6) P.R.O కావలెను. 98481 84623.

ఆఫీసులో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ స్టాఫ్, అకౌంటెంట్స్, ఫోన్ ఇన్‌ఛార్జ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్, ఆఫీసుబాయ్స్ కావలెను. సంప్రదించండి. Ph: 97046 07208.

Adine Charitable Trust లో పనిచేయుటకు జిల్లాలోని మండలాలకు జనరల్ బాడీ స్టాఫ్ కావలెను. ఆసక్తి ఉన్నవారు 80199 31254 కి కాల్ చేయగలరు.

విజన్ ఆటోమోటివ్స్ అనే ఆటో షోరూం గుంటూరు బ్రాంచ్, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, మంగళగిరి నందు బ్రాంచ్ మేనేజర్స్ - 5, సేల్స్ మేనేజర్స్ - 5, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 25 కావలెను. సంప్రదించండి 77999 09045, 77999 09054. Email: visionauto.guntur@gmail.com.

FACULTY/ TEACHERS

టీచర్లు కావలెను. 6th - 9th EM భాషలకు సబ్జెక్ట్ స్పెషలిస్ట్ బోధించుటకు అర్హత, అనుభవము కలిగిన పార్ట్/ ఫుల్ టైం టీచర్ మరియు డిగ్రీ అర్హత కలిగిన పేట్ సూపర్‌వైజర్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. విజ్ఞాన్ వీర్ విద్య స్కూల్, 1 లైను, ఇందిరా నగర్ కాలనీ, సంగడిగుంట, గుంటూరు -3. Ph: 93941 01357.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను. ప్రముఖ కార్పొరేట్ కంపెనీ వారి ఇళ్లు మరియు తోటల (గుంటూరు/ పేరేచర్ల) నందు అనుభవం, బాధ్యత కలిగిన మాజీసైనికులు ఆకర్షణీయమైన జీతం+ వసతి. ఏజెన్సీలు కూడా సంప్రదించవచ్చు. ఫోన్: 88856 21040.

గుంటూరు అరోనగర్ సమీపంలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ సిబ్బంది కావలెను. జీతం 15,000/- (PF & ESI) ఉంది. ఫోన్ నెం. 63031 72601, 95879 51168.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బుకు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541